## ఆంధ్రుల రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై సంబరాలు



మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి లోక్‌సభలో చట్టబద్ధత లభించిన సందర్భంగా గురువారం తాడిపత్రి పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే తన స్వగృహం నుండి కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. అనంతరం పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజధాని అమరావతి చట్టబద్ధత సాధించిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి కొవ్వొత్తులు వెలిగించారు. ఈ వేడుకల సందర్భంగా డీజేలో దేశభక్తి గీతాలు వినిపించడంతో పాటు కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. దీంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ రాజధాని అమరావతికి చట్టబద్ధత రావడం రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయి అన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలు పెరుగుతాయని, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంకరి కమలమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## తాడిపత్రి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని బార్ అసోసియేషన్ భవనంలో జరిగిన సాధారణ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ సీనియర్ న్యాయవాదులు సి.రమేష్‌నాథరెడ్డి, వి.మునయ్య ఆధ్వర్యంలో పారదర్శకంగా జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా చక్రపాణి, మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సాహుల్‌హక్, జాయింట్ సెక్రటరీగా ఫరీద, కోశాధికారిగా కుమారస్వామి, మహిళా కార్యదర్శిగా రవిచంద్రిక, స్పోర్ట్స్ సెక్రటరీగా ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా మౌనిక, కల్చరల్ సెక్రటరీగా నవీన ఎంపికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొని కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## తాడిపత్రి నియోజకవర్గం ఎంఎస్ఎస్ఎస్ అధ్యక్షునిగా గొంది మల్లికార్జున

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

తాడిపత్రి నియోజకవర్గం మాదిగ సంక్షేమ సేవా సంఘం (ఎంఎస్ఎస్ఎస్) అధ్యక్షునిగా గొంది మల్లికార్జున ఎన్నికయ్యారు. ఎంఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాకే రామతీర్థ ఆధ్వర్యంలో గొంది మల్లికార్జునను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సాకే రామతీర్థ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండల, గ్రామ నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం గొంది మల్లికార్జున మాట్లాడుతూ తన పదవికి న్యాయం చేస్తూ మాదిగల సమస్యల పరిష్కారానికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.శంకరయ్య, కోటంక మల్లేష్, ఎక్కలూరు నాగరాజు, రాణాప్రతాప్, చంటి, పరమేష్, నారాయణస్వామి, ప్రతాప్, ఆదెన్న, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయోత్సవ భారీ బైక్ ర్యాలీ

**- జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగిన తాడిపత్రి**

**-భారీగా తరలివచ్చిన హిందువులు**



ర్యాలీలో భారీగా పాల్గొన్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

తాడిపత్రిలో జైశ్రీరామ్ భక్త మండలి ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ విజయోత్సవ భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని చింతల వేంకటరమణస్వామి దేవాలయం వద్ద నుండి గాంధీ కట్ట వరకు జైశ్రీరామ్ భక్త మండలి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా భారీ జనసంద్రం నడుమ హనుమాన్ విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వేలాది మంది బైకులకు హనుమాన్ జెండాలు కట్టుకొని, తలకు హనుమాన్ టోపీలు పెట్టుకుని ఆర్టీసి బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, యల్లనూరు రోడ్డు సర్కిల్, పుట్లూరు రోడ్డు సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్, ప్రభుత్వాసుపత్రి, అశోక్ పిల్లర్, ఆంజనేయస్వామి విగ్రహం, పాత బస్టాండ్ సర్కిల్ మీదుగా గాంధీకట్ట వద్దకు చేరుకున్నారు. ఈ బైక్ ర్యాలీలో జై హనుమాన్, జై హనుమాన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం నిర్వహించిన బహిరంగసభలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ హిందువులు హనుమాన్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీలో పాల్గొనడం ఎంతో ఆనందించదగ్గ విషయమన్నారు. ఎందుకంటే గత ఏడాది కంటే ఈ ఏడాది భారీ సంఖ్యలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ భక్త మండలి సభ్యులు, రామాంజనేయులు, గంగాధర్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



## సంస్మరణసభలో పాల్గొన్న తులసిరెడ్డి, రవీంద్రనాథ్‌శర్మ

**యల్లనూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



తులసిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

యల్లనూరు మండలం దంతలపల్లి గ్రామంలో గురువారం గురువులు సామల జయరామిరెడ్డి, మేడేపల్లి కుల్లాయప్ప చౌదరిల సంస్మరణ సభ ఘనంగా జరిగింది. మహాకవి బమ్మెర పోతన భాగవత భక్త సమాజం దంతలపల్లి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రవీంద్రనాథ్‌శర్మలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ధర్మం నశించినప్పుడు, అధర్మం ఎక్కువైనప్పుడు ధర్మ సంస్థాపన కోసం భగవంతుడు తన తరఫున భూమి మీదికి తన దూతలను పంపిస్తాడని, వారే అవధూతలు, గురువులు అని, అటువంటి అవధూతలే కీర్తిశేషులు సామల జయరామిరెడ్డి, మేడేపల్లి కుల్లాయప్పచౌదరి అన్నారు. వీరిరువురు 57 సంవత్సరాల క్రితమే మహాకవి బమ్మెర పోతన భాగవత భక్త సమాజాన్ని స్థాపించి సమాజంలో ఆధ్యాత్మిక పరిమళాలు ప్రసరింప చేశారన్నారు. ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వేత్తలతో సమాలోచనలు ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. భగవాన్ వ్యాసమహర్షి సంస్కృతంలో భాగవతాన్ని రచించగా సహజ కవి బమ్మెర పోతనామాత్యుడు మధురమైన తెలుగు భాషలో భాగవతాన్ని ఆంధ్రీకరించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగవత సప్తాహం మీడియా ఇన్‌చార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, భాగవతులు రామకంచిరెడ్డి, నరేంద్రనాయుడు, నాగేశ్వర్‌రెడ్డి, వెంకట్‌నాయుడు, చినసుబ్బయ్య, కృష్ణారెడ్డి, దత్తరాజ మునీంద్రస్వామి, బయన్న, నాగమల్లారెడ్డి, శివనాగిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కుల్లాయిరెడ్డి, కేశవరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఐచర్ రమణ, నామా వినయ్, పెద్దఎత్తున భాగవతులు పాల్గొన్నారు.

**రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించిన**

## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతాభివందనాలు

**- పద్మవాణి హైస్కూల్ కరస్పాండెంట్ జి.నాగపీరయ్య**



కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కలిగించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ తాడిపత్రి పట్టణంలోని విజయ నగర్‌కాలనీలో ఉన్న పద్మవాణి హైస్కూల్‌లో కరస్పాండెంట్ జి.నాగపీరయ్య ఆధ్వర్యంలో గురువారం సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు రాజధానులు ఉండేవని ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం రాజధాని లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధానిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి





విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని డిఎంహెచ్‌పి నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె.విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ పొగాకు నియంత్రణ, మాదక ద్రవ్యాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు, మాదక ద్రవ్యాల వాడకం వల్ల హానికరమైన ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. పొగాకు వాడకం వలన క్యాన్సర్, హృదయ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు వంటి రోగాలు వస్తాయన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన వ్యసనం, మానసిక సమస్యలు, శారీరక సమస్యలు వస్తాయన్నారు. కావునా విద్యార్థులు వాటికి దూరంగా వుంటూ తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా వుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, ఎన్‌టిసిపి బి.శ్రీనివాసులు, సోషియల్ వర్కర్ వరలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చాంద్ హఫీజ్ నవాజ్‌కు ఘనసత్కారం



చాంద్ హఫీజ్ నవాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డులోని దూదేకుల (నూర్‌భాష) సేవా సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు హుస్సేన్‌పీరా అధ్యక్షతన చాంద్ హఫీజ్ నవాజ్‌ను శాలువాలు, పూలమాలలతో పాటు సాహిత్య ప్రచురణలు అందజేసి సత్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పద్మావాణి, సూర్య హైస్కూల్స్ కరస్పాండెంట్లు జి.నాగపీరయ్య, బాబయ్య, నేతాజీ దస్తగిరిలు మాట్లాడుతూ తాడిపత్రి ప్రాంతానికి చెందిన సత్య నాదెళ్లలాగా చాంద్ హఫీజ్ నవాజ్ ఐటీ రంగంలో భారతదేశానికి ఖ్యాతి తేవాలన్నారు. ఐఐటీ ఖరగపూర్ వారు దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఆన్‌లైన్ టెస్ట్‌లో 90 వేల మంది పాల్గొంటే ఇద్దరు మాత్రమే ఎంపికయ్యారని అందులో మొదటి స్థానంలో చాంద్ హఫీజ్ నవాజ్ వుండటం గర్వకారణమన్నారు. జిల్లా సైన్స్ సెంటర్‌కు వెబ్ సైట్, ఆండ్రాయిడ్ యాప్‌ను తాడిపత్రికి చెందిన చాంద్ హఫీజ్ నవాజ్ ఉచితంగా రూపకల్పన చేసి ఇచ్చారని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు తెలిపినప్పుడు సంతోషించామన్నారు. సివి రామన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతూనే ఇంత ఖ్యాతి సాధించిన చాంద్ హఫీజ్ నవాజ్ యువతకు ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ దస్తగిరి, కడియాల పెద్దహాజీ, రజాక్‌వలి, ఫక్రుద్దీన్, ఆర్.డి ఖాదర్‌బాష, మాబాష, హుస్సేన్‌పీరా, సుబహాన్, వన్నూరప్ప, కుళ్ళాయప్ప, దస్తగిరి, నబిరసూల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి రాజధాని అమరావతి ఆమోదంపై కదిరిలో బైక్ ర్యాలీ



కదిరిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నేతలు

**కదిరి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఢిల్లీలో కేంద్ర ఉభయసభల్లో చట్టబద్ధత బిల్లుఆమోదంపొందుతూ ఏపి రాజధాని అమరావతిగానిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై కదిరిలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్. పార్థసారధి, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలోబైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ జెండాతోపాటు కూటమి పార్టీలజెండాలను పార్టీల నేతలు చేతపట్టి అంబేద్కర్ సర్కిల్ కూటమి, జీమాన్ సర్కిల్, జ్యోతిరావు పూలే సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరావతి రాష్ట్రరాజధాని నిర్మాణం కోసం అహర్నిశలు కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లును సత్వరమే ఆమోదించేలా చర్యలు చేపట్టిన ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రప్రభుత్వ పెద్దలకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత పట్ల తమ్ముళ్ల హర్షాతిరేకాలు



హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలుపడం ఆంధ్రరాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయమని టిడిపి మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, ఇతర నాయకులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ కూడలి, కొండకమర్లలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం శ్రేణులు భారీగా తరలి వచ్చి సంబరాలు చేసుకున్నారు. బాణా సంచా పేల్చి, కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రుల రాజధానికి చిరునామా లేకుండా గత వైసిపి పాలకులు రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీశారన్నారు. రాష్ట్రాన్ని మూడుముక్కలు చేసి ప్రజల్లో ఆందోళనలు సృష్టించారన్నారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల ఆంధ్రుల సుదీర్ఘ నిరీక్షణకు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం లభించి అమరావతికి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఈ విజయం అమరావతి రైతుల విజయం అన్నారు. ఈ కార్యమ్రంలో మార్కెట యార్డ్ డైరక్టర్లు నిజాం, మస్తానమ్మ, కంచి సురేష్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు బూదిలి ఓబుళరెడ్డి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, తెలుగుమహిళా అధ్యక్షురాలు సుభాషిణి, నాయకులు జాకీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ షఫీ, సంగాల శ్రీనివాసులు, దండగల చన్నకేశువులు, బడిశం రామాంజినేయులు, బాలక్రిష్ణారెడ్డి, షమూన్, ఇర్షాద్, గోగుల వెంకటనారాయణ, డి వెంకటేష్, విజయ్, ఆవుల గంగులప్ప, సాకివేల శ్రీనివాసులు, మండోజి ఆరీఫ్‌ఖాన్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పింఛన్లో కోతపై ఎంపీడీవో కు ఫిర్యాదు

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**



పింఛలో కోత విధించారని ఆందోళన చెందుతున్న బాధిత మహిళ

శ్రీరామనవమి మండలంలోని నబాబుకోటకు చెందిన శెట్టిపల్లి నారాయణమ్మ అనే వృద్ధురాలు గురువారం ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ లో సిబ్బంది కోత విధించారని ఫిర్యాదు చేశారు. పింఛను 4000 ఇవ్వాల్సి ఉండగా కొండకమర్ల కు చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ 3500 మాత్రమే ఇచ్చిందని ఏమని అడిగితే ఇంతే ఇచ్చేది అంతే అంటూ దబాయించిందని ఎండిఓ కు ఫిర్యాదు చేశారు. చివరకు తన మనవడు నిలిదీయగా శనివారం కౌంట్ చేసి మిగిలితే ఇస్తానంటూ చెప్పిందన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో స్పందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరుగకుండా చర్యలు చేపడతామని వృద్ధురాలకు రావాల్సిన రు. 500 ఇప్పిస్తామని పేర్కొన్నారు. ప్రధానంగా అధికారుల పర్యవేక్షణ కొరవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

## అమరావతి చట్టబద్ధతపై విజయోత్సవ సంబరాల



సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

**పెద్దవడుగూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు గురువారం రాజ్యసభలో ఆమోదం పొందిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య కటిక రాష్ట్ర చైర్మన్ హరికృష్ణరావు మాట్లాడుతూ అమరావతి రాజధాని కోసం జరిగిన దీర్ఘకాల పోరాటంలో రైతులు మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అండగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేలుస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య కటిక చైర్మన్ హరికృష్ణరావు, అవులాంపల్లి కేశవరెడ్డి, పరదేశి నారాయణస్వామి, దస్తగిరి, మాజీ జెడ్‌పిటిసి చిరంజీవి, వెంకటరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగన్న, డి.బాషా, రామాంజలరెడ్డి, నాగరాజు, జయరాంరెడ్డి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలకు ప్రత్యేక అధికారులు

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు మండలంలోని 14 పంచాయితీలకు గెజిటెడ్ హోదా కలిగిన అధికారులు నేటి నుండి వారు అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు. ఓడీచెరువు, తంగేడుకుంట పంచాయితీలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడిఓ శివరాంప్రసాద్‌రెడ్డి, చింతమానుపల్లి, డబురువారిపల్లికి డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, కొండకమర్ల, అల్లాపల్లి, శేషయ్యగారిపల్లికి డిప్యూటి ఎంపీడిఓ అంజినప్ప, మామిళ్లకుంట్లపల్లి, తిప్పేపల్లి ఎంపీడిఓ కార్యాలయ పర్యవేక్షకులు వెంకటరమణ, తుమ్మలకుంట్లపల్లి, వెంకటాపురంలకు ఎంఈఓ 2 రమణ, ఇనగళూరు, మిట్టపల్లి, సున్నంపల్లి పంచాయితీలకు ప్రత్యేక అధికారిగా మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్‌లను నియమించింది.

## మేజర్ పంచాయతీ సర్పంచ్ దంపతులకు సన్మానం



సర్పంచ్ దంపతులకు సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్, శ్రీనాథ్ రెడ్డి

**నల్లచెరువు ఏప్రిల్ 2, ప్రభాతవార్త**



సన్మానానికి హాజరైన పలువురు నేతలు

మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ దంపతులకు పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సచివాలయం ఒకటి నందు సర్పంచుకు ఏర్పాటుచేసిన స్థానిక నాయకులు. సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్ల పదవీకాలంలో పంచాయితీకి అభివృద్ధికి. కృషిచేసి. ఢిల్లీ స్థాయిలో అవార్డు పొందారని. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసిన సర్పంచ్ పంచరత్నమ్మ ఉత్పన్న దంపతులను అభినందించారు. సర్పంచ్ పంచరత్నమ్మతోపాటు 14 వార్డుల మెంబర్లను. పారిశుద్ధ్య కార్మికులను దుస్సాలువులతో సన్మానించి. పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక నేతలు. దశరథ రామయ్య నాయుడు, ఎంఆర్ అంజనప్ప,శ్రీధర్ రెడ్డి, ముస్తఫా, ఎస్ పి మోలాలి, బాబు రెడ్డి, పలువురు గ్రామస్తులు శ్రేయోభిలాషులు. పాల్గొన్నారు

## పన్ను వసూళ్లలో మరింత వేగంగా పనిచేయాలి

**- డిపిఓ, డి ఎల్ డి ఈ ఓ.**

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ నాగరాజు నాయుడు

అనంత రూరల్ మండలంలో 2026 27 సంవత్సరానికి సంబంధించి పన్నుల వసూల్ విషయంలో పంచాయతీ అభివృద్ధి అధికారుల సమన్యాయంతో బిల్ కలెక్టర్లు మరింత వేగంగా పనిచేసే వందకు వందశాతం పన్ను వసూళ్లను పూర్తిచేయాలని డిపిఓ నాగరాజు నాయుడు, డి ఎల్ డి ఓ నాగ శివలీల తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ల కు సన్మాన కార్యక్రమాన్ని ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లపై మీ పైన కొంచెం ఒత్తిడి చేసి పన్ను వసూలపై దృష్టిపెట్టామే తప్ప మీ పైన ఎటువంటి కోపం కాదన్నారు. మండల మొత్తం రూ. 8 కోట్ల ఇంటి పన్నులు, ఇతర పన్నులు కలిపి ఉన్నాయని, వాటిలో ఇప్పుడు దాదాపు రూ. 6 కోట్ల వసూలు చేయడం జరిగిందని మిగిలిన రెండు కోట్ల వసూళ్లపై పంచాయతీ అభివృద్ధి అధికారులు, బిల్ కలెక్టర్లు దృష్టి పెట్టి వసూలు చేయాలన్నారు. 6 కోట్ల పన్ను వసూలు చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్ రావు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఫిదాయతుల్లా, సర్దార్ వలి, నరేంద్ర, మల్లికార్జున, గోవింద రాజులు, పద్మావతి, హైమావతి, రాఘవేంద్ర,వర్ల శంకర్, పవన్ కుమార్,సురేంద్ర,దివాకర్,మల్లికార్జున, రఘురాం,చరణ్ కుమార్,రవళి,హమదకుమారి, హరి, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల పాటు నాకు సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు

**కక్కలపల్లి సర్పంచ్ గార్లదిన్నె కృష్ణయ్య**



సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేస్తున్న సర్పంచ్ కృష్ణయ్య.

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి కాలమంతా నేను చెప్పిన విధంగా పనులు చేసి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి నాకు సహకరించిన సచివాలయ ఉద్యోగులకు, పంచాయతీ సిబ్బందికి, పంచాయతీ కార్మికులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందని కక్కలపల్లి గ్రామ సర్పంచ్ గార్లదిన్నె కృష్ణయ్య తెలిపారు. ఆయన పదవీకాలం గురువారం ముగుస్తున్నందున ఆయన సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఐదు సంవత్సరాల పాటు సచివాలయ సిబ్బంది సహకరించినందుకు వారికి మిఠాయిలు పంచి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనారోగ్యంతో వైసీపీ కార్యకర్త మృతి

**తనకల్లు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డి

తనకల్లు మండలం చీకటిమానీపల్లి పంచాయతీ పడమటివారిపల్లికి చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త జె.ఆనంద్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి కదిరి నియోజకవర్గం సమన్వయకర్త బిఎస్ మక్బుల్‌అహ్మద్, తనకల్లు మండల కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డిలు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన కుమారులు జగదీష్, గోవర్ధన్, కుమార్తె శిల్పను పరామర్శించారు. వారితో పాటు వైసిపి నాయకులు నాగభూషణ్‌రెడ్డి, నాగరాజురెడ్డి, జయచంద్రరెడ్డి, ఆనంద్‌రెడ్డి, హరి, భాను, ప్రతాప్, అమీర్, తదితరులు సానుభూతి తెలియజేశారు.

## యువత ఐపిఎల్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి

**- ఎస్ఐ రామాంజనేయరెడ్డి**

**యల్లనూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



ఎస్ఐ రామాంజనేయరెడ్డి

యువత ఐపిఎల్ బెట్టింగ్‌లకు దూరంగా వుండాలని ఎస్ఐ రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఐపిఎల్ బెట్టింగ్‌లకు పాల్పడుతూ తమ కుటుంబ భవిష్యత్తును నాశనం చేసుకోరాదన్నారు. ఎక్కడైనా బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. యువత బెట్టింగులు, చెడు వ్యసనాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని ఎస్ఐ సూచించారు.

06ATP27_06ATP27.qxd 02-04-2026 PM 10:13 Page 1





ఆంజినేయస్వామి చిత్రాన్ని కాపిపొడితో చిత్రీకరించిన దృశ్యం

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

రామగిరి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండలంలోని ఆంజినేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్తులు కూడా ఆలయాలకు వెళ్లి పూజలు చేయించారు. పేరూరులోని మహాత్మాజ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న చిత్రకళా ఉపాధ్యాయుడు శ్రీరాములు, హనుమంతుని చిత్రపటాన్ని కాపిపౌడర్ సైడింగ్‌తో అత్యంత సుందరంగా చిత్రీకరించాడు. హనుమాన్ జయంతి రోజున ఈ చిత్రీకరించడంతో విద్యార్థులు చిత్రపటానికి పూజలు చేశారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరమునకు విశేష స్పందన



ఉచిత కంటి వైద్య శిబిర దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో నీలకంఠాపురం ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి పరీక్ష శిబిరమును రీజనల్ కోఆర్డినేటర్ వాసు ఆధ్వర్యంలో నిర్వహించగా విజిన్ టెక్నీషియన్ తేజ శిబిరంలో పాల్గొన్న ప్రజలకు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత పాఠశాల స్థలదాత మనుమడు, ప్రముఖ డాన్స్ మాస్టర్ రవిచంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన ప్రజలకు కంటి పరీక్షలను నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఆపరేషన్ కూడా ఉచితంగా నిర్వహిస్తామని రీజనల్ కోఆర్డినేటర్ వాసు తెలిపారు. డాన్స్ మాస్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో శిబిరంలోపాల్గొనడానికి విచ్చేసిన వైద్య బృందానికి అన్ని వసతులు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఈసీలు రాజశేఖర్ ,నాగేష్, లతోపాటు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు శివకుమార్, రిటైర్డ్ విఆర్ఓ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు కంటి పరీక్ష పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైన వారిని అమరాపురం నుండి హాస్పిటల్‌కు ఉచిత బస్ ద్వారా తరలించారు. దాదాపు 150 మంది దాకా కంటి పరీక్షా శిబిరంలో పాల్గొని వైద్య సేవలను పొందారు.

## నేటి నుండి గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన

### ముగిసిన సర్పంచుల పదవీకాలం.

కనగానపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అప్పటి వైకాపా ప్రభుత్వంలో 2021 సంవత్సరం ఫిబ్రవరి 7వ తేదీన మండలంలో 18గ్రామపంచాయతీల్లో ఎన్నికలు జరిగాయి.గ్రామ పంచాయతీ ఎన్నికల్లోగెలిచి గ్రామాల్లో పరిపాలనసాగించిన సర్పంచులు వారి పదవీకాలం ఐదుసంవత్సరాలు గురువారంతో పూర్తిఅయింది. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామపంచాయతీలకు మండల స్థాయిలో పనిచేస్తున్న మండల స్థాయి అధికారులను గ్రామ పంచాయి తీలకు ప్రత్యేక పాలన అధికారులుగా ప్రభుత్వం నియమించింది. కనగానపల్లి, దాదులూరు, తగరకుంట, తూముచెర్ల, కేఎన్ పాల్యం, కోనాపురం, వేపకుంట గ్రామపంచాయతీలకు ప్రత్యేక పాలన అధికారిగా ఎంపీడీవో ఎస్. అనిల్ కుమార్ ను నియమించారు. ముత్తవకుంట్ల, బద్దలాపురం, మద్దెలచెరువు, ఎలక్కుంట్ల గ్రామ పంచాయతీలకు ప్రత్యేక పాలన అధికారిగా తహసిల్దార్ జి. వి. ప్రసాద్ ను నియమించారు. పాతపాళ్యం, నర్సంపల్లి, భానుకోట గ్రామపంచాయతీలకు ప్రత్యేకపాలన అధికారిగా మండల విద్యాశాఖ అధికారి 2 కే.టీ. శ్రీదేవిని నియమించారు. ముక్తాపురం, కొండపల్లి, మామిళ్ళపల్లి, కుర్లపల్లి తండా పంచాయతీలకు ప్రత్యేక పాలన అధికారిగా మండల వ్యవసాయ అధికారి బి. మాధురి ను నియమించారు. ఈ అధికారులు నేడు శుక్రవారం మూడో తేదీ నుండి గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే వరకూ అధికారులే గ్రామాల్లో పరిపాలన పాలన కొనసాగిస్తారు.

## గ్రామాలలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బగ్గిరి త్రివేణి

బత్తలపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఎంపీపీ బగ్గిరి త్రివేణి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వేసవిలో నీటి ఎద్దడిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా డివిజనల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ జనార్ధనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి



సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు అధికారులు

మాట్లాడుతూ మండలంలో 216 చేతిపంపులు, 38 స్కీంబోర్లు ఉన్నట్లు వివరించారు. అవి ప్రస్తుతం పని చేస్తున్నాయన్నారు. శ్రీసత్యసాయి వాటర్ సరఫరా జరుగుతోందన్నారు.అదేవిధంగా పత్యాపురం గ్రామానికి రూ.7.40 లక్షలు, కాటమకుంటకు రూ.8.50లక్షలు నీటి సమస్య తలెత్తకుండా నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. నేటితో పంచాయతీలకు సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఆయా పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వస్తారన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇకపై గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని వివరించారు. ఆనంతరం ఎంపీపీ బగ్గిరి త్రివేణి మాట్లాడుతూ మండలంలో నీటి సమస్యను తీర్చేందుకు ముందస్తుగా అన్నిచర్యలు చేపట్టినట్లువివరించారు. పంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ముగిసినా కొత్తగావచ్చిన అధికారులకు సహకారంఅందించాలని ప్రజలకు, అదికారులకు సమన్వయంగా వ్యవహరించాలనికోరారు.డీడీఓ మాట్లాడుతూ గ్రామాలలో నీటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఎక్కడా నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే అవకాశం ఉండదన్నారు. నీటి సమస్యలు తలెత్తితే వెంటనే అదికారుల దృష్టికి తీసుకువస్తే వారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి, ఎంపీడీఓ నరసింహనాయుడు. మల్లిఖార్జున, డిప్యూటి ఎంపీడీఓలు క్రిష్ణప్ప, రామ్మోహన్ నాయుడు, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్కుమార్, తప్పేట ఆంజనేయులు, సుజాత, సర్పంచులు కమతం వరలక్ష్మి, చెడిపోతుల గోపాల్, అక్కిం కాశమ్మ అక్కిం దామోదర్, కంచనగారి రాజశేఖరెడ్డి, మొర్రెడ్డిగారి శారదమ్మ. బండి సరస్వతి సానే జయచంద్రారెడ్డి, చల్లా కరుణాకనాయుడు. మాదిరెడ్డి పద్మావతమ్మ వంకదారి ప్రభాకరరెడ్డి, గుజ్జల రమాదేవితో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐదు కోట్ల ఆంధ్రుల కళ రాజధాని అమరావతి....

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. 40 రాజకీయ పార్టీలు జేజేలు పలికి అమరావతి జయహో అంటూ నినాదం.

మడకశిర టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త



సీఎం,చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

ఐదు కోట్ల ఆంధ్రుల కళ రాజధాని అమరావతి అని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. చట్టసభలో ఆంధ్రుల రాజధాని అమరావతి పని తీర్మానం చేసిన శుభ సందర్భంగా గురువారం సాయంత్రం మాజీ ఎమ్మెల్సీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాలవేసి నరేంద్రమోడీ, సి ఎం, చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, చిత్రపటాలకు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

పాలాభిషేకం చేసి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సంబరాల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష ఆశయం రాజధాని రైతుల కష్టాలు నెరవేరిన శుభదినం పార్లమెంట్ ఉభయ సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం లభించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి , మంత్రి అమిత్ షాకి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రివర్యులు లోకేష్ బాబు లకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ధన్యవాదాలు తెలిపారు.అమరావతికి పట్టిన గ్రహణం నేటితో వీడింది రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్టానికి సవరణ చేసే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది అన్నారు. ఈ చరిత్ర ఆత్మక ఘట్టాన్ని సాకారం చేసిన ఆమోదం తెలిపిన 40 రాజకీయ పార్టీల అందరికి ఒక్క వైసీపీ పార్టీకి తప్ప మిగిలిన పార్టీలన్నీటికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.అనివేత ,కోట్లాది కన్నుల కన్నీళ్లు, ముళ్ళకంచెలు, లాటి దెబ్బలు పోలీసుల బూట్ల కవాతులు ఇవన్నీ తట్టుకొని అమరావతి నిలబడిందన్నారు. ఇలాంటి రాజధాని బిల్లుకు వ్యతిరేకంగా వైసిపి పార్టీ మాట్లాడడం వాళ్ళ వికృత చేష్టలకు అద్దం పట్టినట్లు ఉంది అన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి తన మూర్ఖత్వంతో మూడు ముక్కలాటలాడి ఆంధ్రులకు రాజధాని లేకుండా వితండవాదంతో తన తుగ్లక్ పరిపాలనను నిరూపించుకోవడం జరిగింది అన్నారు. ఈరోజు ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలకు దక్కిన గౌరవంగా అమరావతి తనకు తాను భవిష్యత్తులో పునర్నిర్మించుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో, కన్వీనర్లు నాగరాజు, నాగరాజు , రాష్ట్ర మైనార్టీ సెల్ డైరెక్టర్ భక్తర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు,.జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. మాజీ సర్పంచ్ మాధవ రాజు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓబులేష్. ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు.మాజీ కౌన్సిలర్లు. క్లస్టర్ ఇన్చార్జిలు.కూటమి నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అతిత్వరలో అమరావతి అనే మహానగరాన్ని చూడబోతున్నాం...!

### జగన్ మరింత దిగజారిపోయి.. జోకర్ గా మారిపోయాడు...! చేనేతలకు ఉచిత విద్యుత్ ధ్రువపత్రాల పంపిణీలో పరిటాలశ్రీరామ్

ధర్మవరం, ఏప్రిల్ 2,ప్రభాతవార్త



కేక్‌కట్ చేస్తున్న పరిటాలశ్రీరామ్, టీడీపీనాయకులు

రాష్ట్ర ప్రజలు అతిత్వరలో అమరావతి అనే ఒక మహానగరాన్ని చూడబోతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. పట్టణంలోని 35వ వార్డులో లక్ష్మీనగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో చేనేతలకు ఉచిత విద్యుత్ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం



చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ధ్రువపత్రాలు అందజేస్తున్న పరిటాలశ్రీరామ్

తో పాటు చేనేతలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖమంత్రి నారాలోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.అనంతరం చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ధ్రువపత్రాలనుఅందజేశారు.అదేవిధంగా ధర్మవరంకుచెందిన డిజైనర్‌జూజూరు నాగరాజును పరిటాలశ్రీరామ్‌సన్మానించారు. అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో 5600 మంది హ్యాండ్లూమ్ కార్మికులకు, 780 మంది పవర్లూమ్ కార్మికులకు ఈ పథకం ద్వారా లబ్దిపొందనున్నారని పరిటాలశ్రీరామ్ తెలిపారు. ఈ పథకం ఇంకా ఎవరికైనా వర్తించకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.నిబంధనల ప్రకారం మరోసారి వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఐదున్నర కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష మేరకు అమరావతి ఇక శాశ్వత రాజదానిగా ఉండబోతోందన్నారు. 2014నుంచి 2019 సమయంలో సీఎం చంద్రబాబు ఎన్నో క్లిష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే ఆతరువాత అదికారంలోకివచ్చిన జగన్మోహన్రెడ్డి మూడు ముక్కలాట పేరుతో రియల్ ఎస్టేట్ చేయాలని చూశారన్నారు. ఆ రోజు రైతులను, మహిళలను రోడ్డుపైకి లాగి ఎంతగానో హింసించారో ప్రతి ఒక్కరు చూశారన్నారు.భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమరావతికి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించారన్నారు. అప్పట్లో, మూడు రాజదానులని, ఇప్పుడు కొత్తగా మావిగన్ పేరుతో ఒక రాష్ట్ర రాజధానికి అవహాస్యం చేసే విధంగా మాట్లాడుతూ జోకర్గా మారిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడీఓ సుబ్బానాయుడు, టీడీపీనాయకులు కమతం కాటమయ్య ,పరిశేసుధాకర్, సంధారాఘవ,నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లిషరీఫ్, తోట నారాయణస్వామి, జింకాపురుషోత్తం, కొత్తపేట ఆది. జింకల రాజన్న, బొట్టుకిష్ట తదితరులుపాల్గొన్నారు.

## వక్కల కుంటలో చేపలు మృతి

గుత్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని వక్కల కుంటలో గురువారం పెద్ద సంఖ్యలో చేపలు మృతి చెందాయి. విష ప్రయోగం జరగడంతోనే చేపలు మృతి చెంది ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. పెద్దసంఖ్యలో చేపలు మరణించడంతో కుంట దుర్గంధంతో



కుంటలో చేపలు మరణించిన దృశ్యం

నిండిపోయింది. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా తగు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ.

రొద్దం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పెనుగొండలో జరిగే జై భీమ్ ర్యాలీని జయప్రదం చేయాలని బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ గౌరవాధ్యక్షుడు బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బహుజన చైతన్య వేదిక అభిమానులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది అనంతరం వక్తలు మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా నేడు ఈ దేశంలో గౌరవంగా జీవించే పరిస్థితులు కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీన పెనుగొండలో వై జంక్షన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారిఎత్తున ర్యాలీ నిర్వహిస్తు అక్కడనుండి జూనియర్ కాలేజ్ మైదానంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల వ్యాప్తంగా భారీ ఎత్తున తరలిరావాలని ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌరవాధ్యక్షులు మునిమడుగు నరసింహులు జిల్లా గౌరవాధ్యక్షులు రంగేపల్లి కదిరప్ప నాగేపల్లి రామకృష్ణ సురేష్ మారుతి గోపాల్ గోవిందు నరసింహులు అశ్వర్థ నరేష్ మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రైల్వే ఉద్యోగులకు క్రికెట్ పోటీలు

గుత్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

ఉద్యోగస్తులు క్రీడలు ఆడడం వల్ల ఒత్తిడి తగ్గి, వారి ఉల్లాసానికి ఉపకరిస్తాయని రైల్వే ఏడిఎస్ నారాయణ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్‌లో గురువారం మజ్దూర్ యూనియన్ డివిజన్ కార్యదర్శి విజయకుమార్ పదవీవిరమణను పురస్కరించుకొని స్థానిక బ్రాంచ్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులకు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్‌గా రైల్వే ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్, డ్రీం లెవెల్ జట్ల నడుమ పోటీ జరిగింది. ఈ పోటీలో రైల్వే ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ జట్టు 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొత్తం 16 క్రీడా జట్లు పాల్గొంటున్నాయి. ఈ పోటీలు ఈ నెల 16 వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి విజయకుమార్, డీజిల్ షెడ్ బ్రాంచ్ కార్యదర్శి రామాంజనేయులరెడ్డి, కోశాధికారి కృష్ణానాయక్, ఓపెన్ బ్రాంచ్ కార్యదర్శి శేఖర్‌బాబు, చైర్మన్ సుధీర్, హెడ్ క్వార్టర్స్ బ్రాంచ్ మనోహర్‌బాబు, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఇనిస్టిట్యూట్ కార్యదర్శి నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

## ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

గుంతకల్లు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంజుల వెంకటేష్

ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వాసుపత్రి ముందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మితిమీరిన ఎండల నేపథ్యంలో ప్రజలకు మజ్జిగ, మంచినీళ్లు అందించాలన్న సదుద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా ప్రతి శుక్రవారం ఆసుపత్రికి వచ్చే గర్భిణీ మహిళలకు గుడ్డు, మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి, పట్టణ అధ్యక్షుడు రవిబాబు, జనసేన పార్టీ నాయకులు పురుషోత్తం, సమితి సభ్యులు శ్రీధర్‌రెడ్డి, లింగేశ్వర్, వంశీ, రవీంద్ర, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి శ్రీ జనార్ధన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



వజ్రకరూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమైనట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి క్రిష్ణయ్య తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విశ్వ కేశవ పూజ, పుణ్య హవాహచన, కలశస్తావన, ద్వార తోరణం పూజ, అగ్ని ప్రతిష్టాపన పూజ, మంగళహారతి, సాయంత్రం 6 గంటలకు ధ్వజ ప్రతిష్టం, 4వతేదీ శనివారం హంసవాహనము, 5వ తేదీ ఆదివారం హనుమత్ వాహనము, 6వ తేదీ సోమవారం రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు స్వామివారి కల్యాణోత్సవము అనంతరం గరుడోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఏడవ తేది మంగళవారం సాయంత్రం ఐదున్నర గంటల నుండి బ్రహ్మరథోత్సవం జరుగుతుందన్నారు.

## ఏప్రిల్ 6 నుంచి ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభం..

### ఏప్రిల్ 4 నుంచి 23 వరకూ పునఃశ్చరణ తరగతులు నిర్వహణ

కొత్తచెరువు ఏప్రిల్ 2 ప్రభాత వార్త

శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొత్తచెరువు నందు ఏప్రిల్ 6 వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు అడ్మిషన్లు ప్రారంభం కాబోతున్నాయని డిఐఈఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు, ఇందులో భాగంగా కాలేజీ అడ్మిషన్ డ్రైవ్ కరపత్రాలను డి.ఐ.ఈ.ఓ.చెన్నకేశవప్రసాద్ చే ఆవిష్కరించడం జరిగింది. ఆసక్తిగల విద్యార్థులు కళాశాలకు నేరుగా వచ్చి అడ్మిషన్ పొందగలరు . పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ సబ్జెక్టులకు సంబంధించిన పునఃశ్చరణ తరగతులు కళాశాల నందు జరుగును కావున విద్యార్థిని విద్యార్థులు ఈ తరగతులకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పునఃశ్చరణ తరగతులు ఏప్రిల్ 4 వ తారీకు నుంచి 23వ తారీకు వరకు జరుగును. ఈ కళాశాలలోని కోర్సుల వివరాలు జనరల్ ఎంపీసీ, బైపిసి సిఈసి,హెచ్ఇసి ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం నందు ఉండును ఒకేషనల్ కోర్సులు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ మరియు అకౌంట్స్ అండ్ టాక్సేషన్ కోర్సులు ఇంగ్లీష్ మీడియం నందు మాత్రమే ఉండును.

## హరోంహర శంభో శంకర...

### కన్నులపండువగా మల్లేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం
### -వైభవంగా అక్కమహాదేవి జన్మదిన పూజా కార్యక్రమాలు
### -రథోత్సవంలో వేలాదిగా పాల్గొన్న భక్తజనం

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



ప్రత్యేక పూజలందుకున్న మల్లేశ్వరస్వామి

ఉరవకొండ పట్టణంలో వెలసిన ప్రసిద్ధ మల్లేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. గతనెల 31వ తేది నుంచి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా పౌర్ణమి ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం పూలు, అరటి గెళలతో ప్రత్యేకంగా అలంకరించిన బ్రహ్మరథంలో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను తీసుకొచ్చి కొలువుదీర్చారు. రథం ముందు సాంప్రదాయం ప్రకారం



జనవాహిని నడుమ కొనసాగుతున్న మల్లేశ్వరుని బ్రహ్మరథోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హరహర మహాదేవ శంభో శంఖరా..హరోం హర అంటూ భక్తులు స్వామివారిని స్మరిస్తూ రథాన్ని ముందుకు లాగారు. రథాన్ని ఆలయానికి సమీపంలోని జమ్మివృక్షం వద్దగల మంటపం వరకులాగి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తిరిగి యథాస్థానానికి చేర్చారు. రాత్రి అక్క మహాదేవి జన్మదిన పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో అర్చకులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించడం హర్షణీయం తెదేపా నాయకులు

గుడిబండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త



తెదేపా నాయకులు సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం పై మండల తెలుగు దేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ అమరావతిని నిర్లక్ష్యం చేశారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని ఇలాంటి తరుణంలో పార్లమెంటు లో రాష్ట్ర రాజధాని గా అమరావతికి చట్టబద్ధత కల్పించడం హర్షించదగ్గ విషయమని కావున పార్లమెంటు లో చట్టబద్ధత కల్పించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, తిమ్మలాపురం భీమరాజు, లాయర్ శివకుమార్, నిరంజన్, రవిస్వామి, జనార్దన్, నాచేపల్లి గంగాధర్,శ్రీరామప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సజ్జ కంట రంగనాథ స్వామి రథోత్సవం

సోమందేపల్లి మార్చి 2 ప్రభాతవార్త



రథోత్సవంలో సజ్జ కంట రంగనాథ్ స్వామి

మండలంలోని గుడిపల్లి లోని స్వయంభు వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సజ్జగంట రంగనాథస్వామి స్వామి బ్రహ్మోత్సవాలు లో భాగంగా 5 వ రోజున వేద పండితుల ఆధ్వర్యంలో గోవింద నామ స్మరణతో అత్యంత వైభవంగా ఆలయ ధర్మకర్తలు ఘనంగా రథోత్సవం నిర్వహించడం జరిగింది పెద్ద ఎత్తున భక్తాతలు భక్తిశ్రద్ధలతో పాల్గొని తమ మొక్కులను తీర్చుకొని రథోత్సవంలో పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై సుధాకర్ యాదవ్ గట్టి బందోబస్తును నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రమాకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు, వక్తాదులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## పల్లె పాలనకు ప్రత్యేక అధికారులు నియామకం

రొళ్ల ఏప్రిల్2(ప్రభాతవార్త)

మండలంలో పల్లె పాలనకు ప్రత్యేక అధికారులను నియమించారు.ఇందుకు గెజిటెడ్ స్థాయి అధికారులను ప్రత్యేకా ఆధికారులుగా గుర్తించారు.రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ఆయా జిల్లాల కలెక్టర్లకు జీవో జారీ చేసింది.ఈ మేరకు రొళ్ల మండలంలో 10 పంచాయతీలు ఉండగా 6 మంది అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అందులో భాగంగా గుడ్డ గురికి పంచాయితీకి తాహశీల్దార్ చంద్రశేఖర్ . హులికుంట పంచాయతీకు ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రి. మల్లీన మడుగు,దొడ్డేరి ఎం.రాయపురం పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ కుమార్. కాకి,రొళ్ల పంచాయితీలకు ఎంఈఓ2 శ్రీధర్. బిజీ హళ్లి పంచాయితీకి ఏవో వెంకట బ్రహ్మం.రత్నగిరి, వట్టే బెట్ట పంచాయితీల ఎంఈఓ 1 మోహన్‌ను ప్రత్యేకఅధికారులుగా నియమించారు. సర్పంచుల పదవీకాలం గురువారంతో ముగిసింది. దీంతో శుక్రవారం మండలంలో గ్రామ పంచాయతీలు ప్రత్యేక పాలనఅధికారుల చేతిలోకివెళ్లాయి. ఎన్నికలనిర్వహణపై స్పష్టత లేకపోవడంతో గ్రామీణ స్వపరిపాలనకు తాత్కాలిక విరామం ఏర్పడింది.ఇప్పటి వరకు గ్రామ సమస్యలకు వారధిగా ఉన్న సర్పంచులు, వార్డు సభ్యుల స్థానంలో ఇప్పుడు అధికారుల ఆధ్వర్యంలో పరిపాలన సాగనున్నాయి.ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధుల కొరతతో సమస్యల పరిష్కారం ఆలస్యమయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఎన్నికలు మరింత జాప్యమైతే గ్రామీణ అభివృద్ధి మందగించే పరిస్థితులు తలెత్తవచ్చన్న అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తం వ్యక్తమవుతున్నాయి.

## మండలానికి ప్రత్యేక పాలన అధికారులు

చిలమత్తూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : సర్పంచుల పదవీకాలం ముగియడంతో చిలమత్తూరు మండలానికి ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా దిగువపల్లితాండా, కొడికొండ, శెట్టిపల్లి పంచాయతీలకు సి.భాస్కర్, సోమగట్ట, టేకులోడు, చిలమత్తూరు పంచాయతీలకు ఏవి రమణమూర్తి, వీరాపురం, దేమకేతేపల్లి పంచాయతీలకు బి.హరికృష్ణ బాలాజీ, చాగలేరు, మొరసలపల్లి, పలగలపల్లి పంచాయతీలకు ఎం.అజయ్‌భాస్కర్‌లను ప్రత్యేక పాలన అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులు మృతి

రామగిరి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండలంలోని చెర్లోపల్లివద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదలో తీవ్రంగా గాయపడిన సంజీవన్ (52) అనంతపురం ఆసుపత్రిలో, ఓబుళపతి (50) బెంగళూరూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. ఆయన తమిళనాడు రాష్ట్రం నుంచి జీవనోపాధి కోసం ధర్మవరంలో ఉంటూ బేల్దారి పనులు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. మిగిలినవారు ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందుతున్నారని పోలీసులు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

## వైభవంగా శ్రీజంబుకేశ్వరుని రథోత్సవం

### స్వామివారి మడుగుతేరులో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణం వెలసిన శ్రీ జంబుకేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ రుద్రాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు అనంతరం మడుగుతేరు వద్ద ఆలయ అర్చకులు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రథంగా హోమం నిర్వహించారు అనంతరం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ కాలు శ్రీనివాసులు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మడుగు తీరని లాగారు పేరు బజార్ నుంచి వినాయక సర్కిల్ వరకు లాగారు అక్కడ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు అనంతరం సాయంకాలం బ్రహ్మ రథోత్సవ తీరును లాగారు పౌర్ణమి సందర్భంగా కర్ణాటకలోని హంపి ఉత్సవం రోజు రాయి దగ్గర రాయదుర్గంలో కూడా శ్రీ జంబుకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరగడం ఆనవాయితీ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ శెట్టి నాయకులు బండి కృష్ణమూర్తి టంకశాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛరథంపై విద్యార్థులకు అవగాహన

అమరాపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో దృశ్యం

మండల కేంద్రమైన అమరావురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో స్వచ్ఛరథంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఎంపీడీవోతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, అమరాపురం గ్రామపంచాయతీకార్యదర్శియోగానంద్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. స్వచ్ఛ రథం యొక్క ఉపయోగాలను వివరిస్తూ విద్యార్థులకు ఎంపీడీవో అవగాహన కల్పించారు.

## మెట్టు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కనేకల్ వైసీపీ నాయకులు

కనేకల్లు ఏప్రిల్ 02 ప్రభాతవార్త



మెట్టుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కనేకల్ నాయకులు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మెట్టు విశ్వనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు కనేకల్ పట్టణము నుండి వైఎస్ఆర్సిపి నాయకులు రాయదుర్గానికి భారీగా తరలివెళ్లారు. కనేకల్ మండలం నందు రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి గ తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలం లోని ప్రతి గ్రామము నుండి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజా ప్రతినిధులు జిల్లా విభాగం మరియు అనుబంధ విభాగం అధ్యక్షులు భారీ సంఖ్యలో బయలుదేరి విశ్వనాథ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి. బీసీ సెల్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి హల్లి నాగరాజు, వేమన, మాజీ జెడ్పిటిసి పి. నాగిరెడ్డి. ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, ఆర్కే బద్రి, ఆలూరు చిక్కన్న. ప్రకాష్ చౌదరి, పనింద్ర గౌడ్, భాస్కర్ రెడ్డి, అంబాపురం భాస్కర్ రెడ్డి, తిమ్మారెడ్డి, అశోక్ కుమార్. కనేకల్ ఎంపిటిసి అశోక్. మఘాపీర్ ఎంపీటీసీ గోపాల్, కోఆప్షన్ నెంబర్ చిన్న సర్మస్ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ టాలెంట్ ఎగ్జామ్‌లో కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభా పతాకం

కనేకల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో హిందీ సేవాసదన్ మహావిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి హిందీ టాలెంట్ ఎగ్జామ్‌లో కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పరీక్షల్లో కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా స్థాయికి అర్హత సాధించడం జరిగింది. మండల స్థాయిలోనే తమ ప్రతిభను నిరూపించుకున్న ఈ విద్యార్థులు, అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో కూడా మెరుగైన ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా పూజారి అర్చన సెకండ్ ఇయర్ ఎంపీసీ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకుంది. మరోవైపు ఎస్. హెచ్. సుమియా నజినిన్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ రాష్ట్ర స్థాయి హిందీ టాలెంట్ ఎగ్జామ్‌కు ఎంపిక కావడం ద్వారా కళాశాలకు మరింత గౌరవాన్ని తీసుకొచ్చింది. విద్యార్థుల ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు ఆనందం వ్యక్తం చేస్తూ, "విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కృషి చేస్తే మరిన్ని ఉన్నత స్థాయిలను అధిరోహించగలరని" తెలిపారు. అలాగే హిందీ భాషా అభివృద్ధికి ఇలాంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయ పడ్డారు. కళాశాల అధ్యాపకులు కూడా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పోటీల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఈ విజయంతో కనేకల్ ప్రాంతంలో ఆనంద వాతావరణం నెలకొంది.

## ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు ఘన సన్మానం



సర్పంచ్ లకు సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో రామారావు మరియు కెంకెర ఈరన్న, ఈ ఓ ఆర్ డి ప్రసాద్, వైయస్ ఎంపీపీ కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని సర్పంచులకు ఘనంగా సన్మానం చేశారు. నేటితో పదవీకాలం పూర్తి అయిన సర్పంచులకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసిన సర్పంచుల పాత్ర అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఏపీఓ శివన్న ఎంపిటిసిలు నారాయణ గౌడ్, కెంచప్ప, గ్రామకార్యదర్శులు ఈరన్న గౌరమ్మ సన్మాన గ్రహీతలు సర్పంచులు జితేంద్ర, సదానంద గౌడ్, గోవిందప్ప, హనుమక్క, శివరం చిత్తన్న తదితరులను ఘనంగా సన్మానం చేశారు.

## 30 లక్షలతో పట్టణ పి హెచ్ సీలకు ప్రహరీగోడల నిర్మాణం..!!..



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

రాయదుర్గం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలోని రెండు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రహరీ గోడల నిర్మాణానికి రూ. 30లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. భంభం స్వామి లేఔట్ లో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం భంభం స్వామి లే ఔట్ ప్రాంతంలోని భవనానికి రూ. 13లక్షలు, గౌడ లే ఔట్ ఆరోగ్య కేంద్రానికి రూ.17 లక్షలతో ప్రహరీ గోడలు నిర్మిస్తామన్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలో ఈ భవనాలకు రక్షణగా ఉండడంతో పాటు ఇక్కడికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, నటకశాల హనుమంతు, అగ్రహారం కిరణ్, రావుత్ రాజశేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు...!

ధర్మవరం, ఏప్రిల్ 2,ప్రభాతవార్త



సఫారు లక్ష్మణరావు(ఫైల్‌ఫోటో)

పట్టణంలోని గాండ్ల వీదికి చెందిన చింతా చిన్నకొండన్న (36) బుధవారం బత్తలపల్లి సమీపంలోని సంజీవపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో విశ్వదీపాసేవాసంఘం సభ్యులు మృతురాలి కుటుంబసభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారం మేరకు ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో జిల్లా అంధతనివారణసంస్థ, విజయవాడ ఎల్వీప్రసాద్ నేత్రాలయ వారి టెక్నీషియన్ యూప్రసాద్ కంటి కార్నియా సేకరిం చడం జరిగిందన్నారు. మృతుని తల్లి శకుంతలమ్మ, బార్య గీతాంజలి, కుటుం బసభ్యులు నాగేశ్వరి, ముత్యాలు, అశ్విని, సూరి, పెద్దకొండప్ప, శ్రీనివాసులు, శం కరనారాయణలకు విశ్వదీపాసంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ 0లో ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్రనాయక్, డాక్టరార్రిశ్రీనివాసులు, విశ్రాంత వైద్యులు నరసింహులు, డాక్టర్ నివేదిత, డాక్టర్ వైష్ణవి, విశ్వదీపాసేవాసంఘం పౌండర్ కోళ్లమొరంచంద్రశేఖరెడ్డి, సంఘంపట్టణ అధ్యక్షులుగాజుల సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఘనంగా ఆత్మీయవీడ్కోలు.



సర్పంచ్లను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రసం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సర్పసంచులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశసనికి పంచాయతీ కార్యదర్శి లు ఎంపి టి సిలు పలువురు వైసీపీ నేతలు హాజరయ్యారు ఈ సందర్భంగా సర్పసంచులు త మయొక్క ఐదు సంవత్సరాల పాలనలో గ్రామాలయందు సాధించిన పురోగతి పడ్డ శ్రమ తెలియ చేసారు అనంతరం సర్పంచులకు ఎంపీపీ ఖంభం చంద్ర శేఖర్ రెడ్డి పూలమాలవవేసి శాలు వలతో సత్కరించి విందుభోజనం ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమం లో యస్ కొండాపురం సర్పంచ్ మల్లెల వనిత ఎంపీపీ కన్నభ చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడిఓ పూలమాల వేసి శాలువాతో సత్కరించడం జరిగింది.

## కోట్ల ఆంధ్రుల కల నిజమైన వేళ

### జయహో అమరావతి అంటూ నినాదం. మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎంపీడీవో తెదేపా నాయకులు

రొద్దం. ఏప్రిల్ 2 ప్రభాతవార్త



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న తెదేపా నాయకులుఐదు

ఐదు కోట్ల ఆంధ్రుల కలను నిజం చేసిన వేళ మండల కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ నరహరి ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జడ్పిటిసి చిన్నపయ్య మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల కలను ఈ రోజున ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో కల నెరవేరిందని ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి అధ్యక్షుడు మాధవ్ లోకేష్ బాబుల సమన్వయంతో రాబోవు రోజుల్లో అమరావతి రాష్ట్రం మరింత పరుగులు పెడుతూ అభివృద్ధి పురోగతి సాధిస్తుందని అంతేకాకుండా రాబోవు సంస్థ కథ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసే అధిష్టానం ఎవరినైతే నిర్ణయిస్తుందో వారిని బలపరిచి గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందనే రొద్దం మండలంలో కోట్ల రూపాయలతో మంత్రి సవిత అభివృద్ధి పనులు చేపట్టి త్వరితగతన పూర్తి చేయడం జరుగుతుందని అవే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వారి ఇంటి ముంగిట అందుతున్నాయని ఇవన్నీ కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాబోవు మూడేళ్ల కాలంలో మన మండలం మరింత అభివృద్ధికి నోచుకుంటుందని తెలియజేశాడు రొద్దం పురవీధుల గుండా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి సవితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లో పాల్గొన్నారు అనంతరం పార్టీ కార్యాలయంలో కొవ్వొత్తుల ప్రదర్శనచేపట్టారు ఈకార్యక్రమంలో సింగిల్విండో ప్రెసిడెంట్ వీరాంజనేయులు యువ నాయకుడు శ్రీనాథ్ చౌదరి వి చంద్రశేఖర్ కె చంద్రశేఖర్ అక్బర్ తిరుపాల్ నాయుడు అశ్వర్థ మనోహర్ ఆదిశేషు ఉమాశంకర్ నరసింహమూర్తి ఎన్ రామకృష్ణసిద్దన్న నరసింహులు రుద్ర ప్రసాద్ నాగ మురళి సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జూదరుల అరెస్ట్ 5 మందిపై కేసు నమోదు

అగళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోడిపల్లి పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్న శిబిరంపై దాడి చేసి ఐదు మందిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శోభారాణి తెలిపారు. వారి వద్ద నుండి 1250 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో పేకాట ఆడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఎస్సై సందర్భంగా తెలిపారు.

## ఎంబిఏ కళాశాలను తనిఖీ చేసిన వైస్ ఛాన్సలర్

గుత్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



కళాశాలను వైస్ ఛాన్సలర్ తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని సిఎస్ఐఆర్డి ఎంబిఏ కళాశాలను గురువారం ఎస్కె యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్వీఆర్ జ్యోతికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ సిహెచ్బి రసెల్కిరణ్ వైస్ ఛాన్సలర్‌ను సత్కరించి భారత రాజ్యాంగం పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివయ్య, రాజశేఖర్, సృజన, సబిత, షేక్షావలి, నజీర్, అలీషా, సురేష్, ప్రభాకర్‌నాయుడు, రమణ, మహబూబ్‌బాషా, ప్రకాష్‌కుమార్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు రూ. 50 వేలు విరాళం

గుంతకల్లు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న రంగన్న

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు టీడీపీ మాజీ కౌన్సిలర్ రంగన్న 50 వేల రూపాయల విరాళం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ కమిటీ వారికి గురువారం తన స్వగృహంలో నగదు అందజేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రంగన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవల్ స్వామిదాస్ మాదిగ, శ్రీనివాస్‌రాజు, నరసింహులు పాల్గొన్నారు.

## దేశమంతా చూసేలా.. తెలుగు వాడు గర్వించేలా.. అమరావతికి చట్టబద్ధత వచ్చింది

- పార్లమెంటులో ఉభయసభల ఆమోదంపై పరిటాల శ్రీరామ్ హర్షం
- వెంకటాపురంలో దీపాలు వెలిగించి, టపాసులు పేల్చి సంబరాలు

రామగిరి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



జాతీయ జెండాను, టిడిపి పార్టీ జెండాను చూపుతున్న పరిటాల శ్రీరామ్ దంపతులు

దేశంలో 40పార్టీల మద్దతుతో.. తెలుగు వాడు గర్వించే విధంగా... రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించిందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల



సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

శ్రీరామ్ అన్నారు. పార్ల మెంటులో ఉభయ సభల్లో అమరావతికి ఆమోదం తెలపడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసం వద్ద పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. తన సతీమణి పరిటాల జ్ఞానతో పాటు వెంకటాపురం గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అమరావతిపై కమ్ముకున్న చీకట్లు తొలగిపోయాయని దీపాలు వెలిగించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి గ్రామస్తులంతా సంబరాల్లో మునిగారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ..ఇన్ని రోజులు అమరావతి విషయంలో ఉన్న కొంత ఆందోళనకర పరిస్థితి తొలగిపోయిందన్నారు. భవిష్యత్తులో ఎవరు వచ్చినా అమరావతి శాశ్వత రాజధాని అనే విధంగా చట్టబద్ధత లభించిందన్నారు. 40 పార్టీల మద్దతుతో అమరావతికి చట్టబద్ధత రావడం మరింత సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రతి ఒక్క తెలుగు వాడు ఆనందించే క్షణం అని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.

## రాజధానిగా అమరావతికి చట్టబద్ధత ఐదు కోట్ల ఆంధ్రుల రాజధాని అమరావతి

- సంబరాలు చేసుకున్న కూటమి నాయకులు

అగళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



పేల్చి సంబరాలు చేసుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

5 కోట్ల మంది ఆంధ్రుల రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించడంపై తెలుగు తమ్ముళ్లతోపాటు జనసేన, బీజేపీ నాయకులు హర్షంవ్యక్తం చేశారు. ముందుగా అగళి హైవేరోడ్డునుంచిఎన్టీఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో టపాసులు పేల్చి స్వీట్లను పంపిణీ చేసుకుని ఆంధ్ర ప్రదేశ్ రాజధానిఅమరావతి అనినినాదాలు చేశారు. కేక్‌కట్ చేసిస్వీట్లు పంపిణీ చేసుకున్నారు. రాజధాని అమరావతిగా పార్లమెంట్‌తో తీర్మాణం చేయడంపై మండలంలోనిపల్లెపల్లెల్లో సంబరాలు మిన్నంటాయి. ఎన్టీఆర్ వవిగ్రహానికి పూలమాలలు వేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పటి నుంచి రాజధాని లేని రాష్ట్రంగా రాష్ట్రం ఉండిందని, దానినిదృష్టిలో ఉంచుకుని ప్రదాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకుని పార్లమెంట్‌లో అమరావతి రాజధానిగా తీర్మాణం చేయించడంపై సంబరాలు అంబరాన్నిఅంటాయి. ఆంధ్రర్ప్రదేశ్ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునేరజుఇది అని ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందని తెలుగుదేశం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిరేణుకా కామరాజు, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, నాయకులు జయరామ్, రాజన్న, చంద్రప్ప, మల్లిక, శివలింగప్ప, షౌకతలి, నారాయణప్ప, వికాష్, రామజ్జ, మల్లేష్, మీసేనాగరాజు, సన్నప్ప, రాజన్న, తిప్పేస్వామి, రమేష్, వీరేష్, రవికుమార్, బిజెపి మండల అధ్యక్షురాలు విక్టోరియా, కృష్ణప్ప, మారుతి, నందీష్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవసరం

-జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

-జై కిసాన్ అక్షయపాత్ర క్షేత్రాన్ని సందర్శించిన కేజీబీవీ విద్యార్థినులు



అక్షయ పాత్ర కేత్రంలో పండించిన సొరకాయలను చూపుతున్న కేజీబీవీ ప్రిన్సిపాల్ సిబ్బంది

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండటం అవసరమని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ అన్నారు. పట్టణంలోని రాయంపల్లి రోడ్డులోగల జై కిసాన్ అక్షయపాత్ర ప్రదర్శన, శిక్షణ కేంద్రాన్ని గురువారం ఉదయం ఉరవకొండ కస్తూరా బ గాంధీ బాలికల విద్యాలయం 7,8వ తరగతుల విద్యార్థులు ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి ఆధ్వర్యంలో



క్షేత్రాన్ని సందర్శించిన కేజీబీవీ విద్యార్థులతో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

సందర్శించారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో ఆహార భద్రత, నేల ఆరోగ్యంపట్ల ప్రతి ఒక్కరికీ కనీస అవగాహన అవసరమన్నారు. తక్కువ విస్తీర్ణ, తక్కువ నీటితో రసాయనాలులేని పద్ధతిలో ఆరోగ్యవంతమైన పంటలను ఎలా పండించాలో అందరికీ తెలియజేయడమే తమ ఉద్దేశమని విద్యార్థులకు వివరించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకునే విజ్ఞానంతోపాటు ఇలాంటి క్షేత్ర పర్యటనల ద్వారా ప్రకృతికి దగ్గరవుతారన్నారు. బహుళ పొరల వ్యవసాయంతో చేకూరే ప్రయోజనాలను అందరికీ తెలియజేయాలని జై కిసాన్ ఫౌండేషన్ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. వ్యవసాయంలో ఎంతో అనుభవం కల్గిన నాగమల్లి ఓబులేష్ జై కిసాన్ ఫౌండేషన్ ద్వారా నిత్యం రైతులను జాగృతం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ సభ్యుడు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికు చట్టబద్ధతపై ఉరవకొండలో టీడీపీ సంబరాలు

- క్యాండిళ్లు వెలిగించి బాణాసంచా పేల్చిన టీడీపీ శ్రేణులు



అమరావతికు చట్టబద్ధత లభించడంపై ఉరవకొండలో జరిగిన క్యాండిళ్ల ప్రదర్శన, సంబరాల దృశ్యాలు



ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిను పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం తెలిపి చట్టబద్ధత కల్పించడంపై నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం రాత్రి సంబరాలు జరుపుకున్నాయి. క్యాండిళ్లతో ప్రదర్శన నిర్వహించి బాణా సంచాపేల్చారు. అంతకు ముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అమరావతిని చంపేయాలని మాజీ సీయం జగన్మోహన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా అవి ఫలించలేదని చివరికి ప్రజల అశలు, ఆకాంక్షలు నెరవేరాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీయం కొణిదెల పవన్‌కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, నాయకులు మాదినేని రామాంజినేయులు, మోపిడి గోవిందు, కె.జె.కుళ్లాయప్ప, పి.రాజేష్, పి.నిరంజన్‌గౌడ్, ఎం.రామాంజినేయులు, ఈడిగ వేణుగౌడ్, ఎం.వరప్రసాద్, కె.ఖలంధర్, నిమ్మల ప్రసాద్, తాజుద్దీన్, శంకర సుదర్శన్, మణిచౌదరి, అనీల్, మరుట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత చారిత్రాత్మక విజయం

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త



సంబరాల చేసుకున్న తెదేపా శ్రేణులు

అమరావతి రాజధానికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మక విజయమని తెలుగుదేశం పార్టీ నాయకులు మోపూరి రామ్మోహన్ నాయుడు, గుత్త నర్యనారాయణ పేర్కొన్నారు. ధర్మవరం మండలం ఏలుకుంట్ల గ్రామంలో అమరావతి రాజధానికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంపై టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి, కొవ్వొత్తులతో వెలుగులు నింపి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానికటిడిపినాయకులు మాట్లాడుతూ గతఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ కు రాజధానిలేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం గాక రాజధాని రైతులను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారనిఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఆఖరికి రాజధాని లేకుండా చేశారని ఎద్దేవాచేశారు. ప్రస్తుతంకూటమిఏర్పడిన తర్వాతముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరాజధాని అమరావతికి చట్టబద్ధతకల్పించడం జరిగిందన్నారు. అమరావతి విష్నయ పై ప్రధాని నరేంద్ర మోడీ హోం శాఖ మంత్రి అమిత్‌షాలు ప్రత్యేకచొరవలుతీసుకుని అమరావతిరాజధానిగా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంపై ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రానికి పునర్జన్మఇచ్చి నట్లు భావిస్తు న్నామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు భాస్కర్, పురుషోత్తం, మస్తానప్ప, రామచంద్ర, ప్రకాష్, నారాయణస్వామి, గొల్ల సత్యప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

